క్లుప్తంగా

'వ్యక్తిగత విమర్శలు సరికాదు'

హుస్నాబాద్: కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్ ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌పై వ్యక్తిగత విమర్శలు మానుకోవాలని నేషనల్ లేబర్ కో ఆపరేటివ్ సొసైటీ ఫెడరేషన్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి హితవు పలికారు. పట్టణంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం ఆమె మాట్లాడారు. మరోసారి వ్యక్తిగత విమర్శలు చేస్తే ఊరుకోమని, అవసరమైతే భౌతికదాడులకు వెనుకాడబోమని హెచ్చరించారు. సమావేశంలో ఎంపీపీ లకావత్ మానస, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పరుశురాములు, సర్పంచ్‌లు రమేష్, రజిత, బత్తుల మల్లయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సాయన్న, మాజీ జెడ్పీటీసీ బీలునాయక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే బడుగులకు న్యాయం

చిన్నకోడూరు(సిద్దిపేట): పేద, బడుగు బలహీనవర్గాల బతుకులు మార్చే పార్టీ బీఆర్ఎస్ అని ఆ పార్టీ మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి జహంగీర్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్దకోడూరులో 50 మంది ఆటో డ్రైవర్లు మంత్రి హరీశ్‌రావుకు మద్దతుగా ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ అన్నివర్గాలకు సమ ప్రాధాన్యం ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షుడు వెంకట్, ఉపాధ్యక్షులు పర్శరాములు, శ్రీనివాస్, భాస్కర్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

దుబ్బాకలో బీజేపీ గెలుపు ఖాయం

మిరుదొడ్డి(దుబ్బాక): దుబ్బాకలో బీజేపీ గెలుపు ఖాయమని ఆపార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మొగుళ్ల మల్లేశం అన్నారు. మిరుదొడ్డిలో బీజేపీ మండల అధ్యక్షుడు ఎల్ముల దేవరాజు ఆధ్వర్యంలో దుబ్బాక బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావుకు మద్దతుగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు ఎల్లం, నర్సింహులు, రాజు, రాములు, శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, భూపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు ఆర్టీసీ అద్దె బస్సులు

హుస్నాబాద్: అయ్యప్ప భక్తుల కోసం శబరిమలకు అద్దె ప్రాతిపదికన ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సులను సమకూరుస్తుందని కరీంనగర్ రీజియన్ రీజినల్ మేనేజర్ సుచరిత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బస్సును అద్దెకు బుక్ చేసిన గురుస్వామికి ఉచిత ప్రయాణం ఉంటుందన్నారు. ఒకటి కంటే ఎక్కువ బస్సులు బుక్ చేసిన గురుస్వామికి ఆబస్సులపై రోజుకు రూ. 300 కమీషన్ సైతం ఇస్తామని వెల్లడించారు.

జాతీయ పోటీలకు తోట సతీష్



ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): గోవాలో జరగనున్న 37వ జాతీయ క్రీడలకు యోగా విభాగంలో టెక్నికల్ అఫీషియల్‌గా జిల్లాకు చెందిన యోగా శిక్షకులు తోట సతీష్ ఎంపికైనట్లు రాష్ట్ర యోగా అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీధర్‌రావు, ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 9వ తేదీన గోవా ముఖ్యమంత్రి చేతులమీదుగా అవార్డును అందుకోనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా సతీష్‌ను డీఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఏడీ వెంకటేశ్వర్ రెడ్డి, తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీధర్‌రావు, తదితరులు అభినందించారు.

ప్రగతికి పట్టం కట్టండి.. కేసీఆర్‌ను గెలిపించండి

గజ్వేల్‌రూరల్: అభివృద్ధికి పట్టం కట్టిన కేసీఆర్‌ను భారీ మెజార్టీతో మరోసారి గెలిపించుకుందామని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కోనాపూర్, దాతర్‌పల్లి గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ పాలనలో ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరావతి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశంగౌడ్, వైస్ ఎంపీపీ కృష్ణ, సర్పంచ్‌లు, నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం

ములుగు(గజ్వేల్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించడం ఖాయమని రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ జిల్లా అధ్యక్షుడు బూరం గణేష్‌యాదవ్ అన్నారు. మండలంలోని కొత్తూరులో శుక్రవారం ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని.. వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని పేర్కొన్నారు. సమావేశంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు యాదగిరి, ఉపాధ్యక్షుడు వీరేశ్, కార్యదర్శి సత్యనారాయణ, నర్సింహా, శ్రీనివాస్‌గౌడ్, యాదగిరి పాల్గొన్నారు.



వెంకట్రావుపేట వద్ద రఘునందన్‌రావు వాహనం తనిఖీ



వంటిమామిడి వద్ద ఈటల కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

చెక్‌పోస్టుల వద్ద వాహనాలను పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేస్తున్నారు. తొగుట మండలం వెంకట్రావుపేట చెక్‌పోస్టు వద్ద శుక్రవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు వాహనాన్ని తనిఖీ చేశారు. అలాగే ములుగు మండలం వంటిమామిడి చెక్‌పోస్టు వద్ద బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కారును తనిఖీ చేశారు. – తొగుట(దుబ్బాక)/ములుగు(గజ్వేల్)

కేసీఆర్ గెలుపునకు కృషి చేస్తాం



మంత్రి హరీశ్‌రావుతో కొల్గూరు యాదవ సంఘం సభ్యులు

సిద్దిపేటజోన్/గజ్వేల్‌రూరల్: మండల పరిధిలోని కొల్గూరుకు చెందిన పలువురు యాదవ సంఘం సభ్యులు శుక్రవారం మంత్రి హరీశ్‌రావును కలిశారు. కొల్గూరు ఎంపీటీసీ గొడుగు జ్యోతిస్వామి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో మంత్రిని కలిసి బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపుతూ కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని పేర్కొన్నారు. అలాగే ముదిరాజ్ పోరాట హక్కుల సమితి ప్రతినిధులు పలువురు మంత్రిని కలిసి పలు అంశాలపై వినతిపత్రం అందజేశారు. మంత్రిని కలిసిన వారిలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు వడిగే ప్రశాంత్, సలహాదారు మిద్దె రవి, ఉపాధ్యక్షుడు జంగిటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ యోగా పోటీలకు ఎంపిక

కొండపాక(గజ్వేల్): మండలంలోని మర్పడ్గ హైస్కూల్ విద్యార్థులు జాతీయ యోగా పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల సిద్దిపేటలో నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో అండర్- 17 బాలికల విభాగంలో వెన్నెల, బాలుర విభాగంలో దీపక్, అండర్-14 బాలికల విభాగంలో భార్గవి, శ్రీవల్లి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయిలో పాల్గొనే అవకాశం దిక్కించుకున్నారు.



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

జోరుగా బీఆర్ఎస్ ప్రచారం



కొండపాక: బొబ్బాయిపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు



వర్గల్: మాదారంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ యాదవరెడ్డి

కొండపాక(గజ్వేల్)/ములుగు/వర్గల్/మర్కూక్: బీఆర్ఎస్ ప్రచారం జోరందుకుంది. శుక్రవారం కుకునూరుపల్లి మండలంలోని బొబ్బాయిపల్లి, రామునిపల్లిలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రైతుబంధు సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు దేవీ రవీందర్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే కొండపాక మండల పరిధిలోని బందారం గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ ర్యాగల్ల దుర్గయ్య ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వీరికి కండువా కప్పి వంటేరు ప్రతాప్‌రెడ్డి పార్టీలోకి ఆహ్వానించారు. ములుగు మండలం శ్రీరాంపూర్, దాసర్లపల్లిలో వంటిమామిడి మార్కెట్ కమిటీ చైర్మన్ జహంగీర్ బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అలాగే వర్గల్ మండలం మాదారం, గిర్మాపూర్, గోవిందాపూర్, జబ్బాపూర్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారానికి ఎమ్మెల్సీ యాదవరెడ్డి హాజరై మాట్లాడారు. సీఎం కేసీఆర్‌ను లక్షపైగా మెజారిటీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. మర్కూక్ మండలంలోని భవానందాపూర్‌లో మండల పార్టీ అధ్యక్షుడు కరుణాకర్‌రెడ్డి, ఎంపీపీ పాండుగౌడ్, జెడ్పీటీసీ మంగమ్మ రాంచంద్రం, ఎంపీపీ ఉపాధ్యక్షుడు బాల్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణ యాదవ్ తదితరులు ప్రచారం నిర్వహించారు.

ఆరు గ్యారంటీలతో అధికారంలోకి..



మాట్లాడుతున్న గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి

జగదేవ్‌పూర్(గజ్వేల్): కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో బీఆర్ఎస్‌లో వణుకు మొదలైందని గజ్వేల్ కాంగ్రెస్ అభ్యర్థి నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కొండపోచమ్మ ఆలయంలో పూజలు చేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. జంగంరెడ్డిపల్లి, తిగుల్ నర్సాపూర్, చాట్లపల్లి, అంతాయిగూడ, వట్టిపల్లిలో ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఆరు గ్యారంటీలతో అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. తొమ్మిదేళ్ల పాలనలో గజ్వేల్ ప్రజలకు ఎలాంటి న్యాయం జరగలేదని వాపోయారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, నాయకులు నరేందర్‌రెడ్డి, మల్లేశం, అశోక్, నర్సింలు, హన్మంతరెడ్డి, రాజు, రాము, లక్ష్మారెడ్డి, సుదర్శన్‌రెడ్డి, బంగారురెడ్డి, సత్యానారాయణ, కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి సమక్షంలో చేరికలు



కాంగ్రెస్‌లో చేరిన వారితో రేవంత్‌రెడ్డి, కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి

చేర్యాల(సిద్దిపేట): చేర్యాలకు చెందిన జేఏసీ నాయకులతో పాటు పలువురు మాజీ ప్రజాప్రతినిధులు శుక్రవారం జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. మాజీ ఎంపీపీ, జేఏసీ చైర్మన్ రామగళ్ల పరమేశ్వర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, రేబర్తి పీఏసీఎస్ మాజీ చైర్మన్ కామిడి రమేష్‌రెడ్డి, లింగపురం మాజీ సర్పంచ్ సందిటి లక్ష్మి రెడ్డి, కడవేర్గు మాజీ సర్పంచ్ ఎండీ. లాల్, న్యాయవాది అనంతుల నరేందర్, బీజేపీ నాయకుడు బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డి, జేఏసీ నాయకుడు గద్దల మహేందర్, తదితరులు చేరిన వారిలో ఉన్నారు. కార్యక్రమంలో మద్దూరు జెడ్పీటీసీ గిరి కొండల్‌రెడ్డి, చేర్యాల మండల పార్టీ అధ్యక్షుడు ఆది శ్రీనివాస్, నాయకులు ముస్త్యాల యాదగిరి, సిద్దిరాములు, శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

'రైతులకు ఇబ్బంది లేకుండా చూడండి'

హుస్నాబాద్: హుస్నాబాద్ పరిధిలోని బాలాజీ కాటన్ ఇండస్ట్రీస్, ఎస్ఆర్ఆర్ ఇండస్ట్రీస్‌ను శుక్రవారం హైదరాబాద్ ప్రాంతీయ మార్కెటింగ్ సంచాలకులు ఇఫ్తెకార్ నజీబ్ సందర్శించారు. పత్తి కొనుగోళ్లు, ధరలు పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా చూడాలన్నారు. ధర తక్కువైతే సీసీఐ ద్వారా కొనుగోళ్లు చేసేందుకు సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు, సీసీఐ కాటన్ కొనుగోలు అధికారి పంకజ్, మార్కెట్ కార్యదర్శి సుజన్‌కుమార్ పాల్గొన్నారు.

సతీష్‌కుమార్‌కు అండగా నిలవాలి

హుస్నాబాద్‌రూరల్/కోహెడ: ఎమ్మెల్యే సతీష్‌కుమార్‌కు అండగా నిలిచి మూడోసారి గెలిపించాలని ఎంపీపీ లకావత మానస కోరారు. శుక్రవారం జిల్లెలగడ్డలో మార్కెట్ చైర్‌పర్సన్ ఎడబోయిన రజినితో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వంగ వెంకట్రామిరెడ్డి, సర్పంచ్ లావుడ్య స్వరూప, తదితరులు పాల్గొన్నారు. అలాగే కోహెడలో ప్యాక్స్ చైర్మన్ పెరియాల దేవేందర్‌రావు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సతీశ్‌కుమార్ గెలుపునకు యువత కృషి చేయాలని కోరారు.



'కాంగ్రెస్ ప్రచారాన్ని అడ్డుకుంటాం'



మాట్లాడుతున్న గిరిజన సంఘాల నాయకులు

అక్కన్నపేట(హుస్నాబాద్): హుస్నాబాద్ నియోజకవర్గంలోని అన్ని గిరిజన తండాల్లో కాంగ్రెస్ ప్రచారాన్ని అడ్డుకొని తీరుతామని గిరిజన సంఘాల నాయకులు తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ.. 50 ఏళ్లు పాలించినా కాంగ్రెస్ గిరిజన తండాలకు ఏం చేసిందని ప్రశ్నించారు. కనీసం తండాలను పట్టించుకున్న పాపానపోలేదని వాపోయారు. జనాభా ఉన్న గిరిజన తండాలను జీపీలుగా ఏర్పాటుచేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. పొన్నం ప్రభాకర్ హత్యా రాజకీయాలు ఉమ్మడి జిల్లా ప్రజలందరికీ తెలుసన్నారు. మూడోసారి సతీష్‌కుమార్ గెలుపు ఖాయమని తెలిపారు. కార్యక్రమంలో భీమదేవరపల్లి మాజీ జెడ్పీటీసీ మాలోతు రాంచందర్‌నాయక్, ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ రాష్ట్ర నాయకుడు గుగులోతు తిరుపతినాయక్, నాయకులు రాజునాయక్, కృష్ణనాయక్, వీరన్ననాయక్, తిరుపతి, జవహర్‌లాల్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

యువతి అదృశ్యం



చామంతి

కొమురవెల్లి(సిద్దిపేట): యువతి అదృశ్యమైన సంఘటన కొమురవెల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో శుక్రవారం జరిగింది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన గోదల చంద్రయ్య కూతురు చామంతి(23) ఈనెల 2వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగిరాలేదు. బంధువులు, స్నేహితుల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. యువతి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసిన వారు కొమురవెల్లి పోలీస్‌స్టేషన్‌ను సంప్రదించాలని కోరారు.

'దళితులను ఆదుకుంటాం'

సిద్దిపేటరూరల్: కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు అనంతరం దళితులను అన్ని విధాలుగా ఆదుకుంటామని సిద్దిపేట కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి పూజల హరికృష్ణ అన్నారు. శుక్రవారం నారాయణరావుపేట మండల పరిధిలోని జక్కాపూర్‌లో దాదాపు 100 మందికిపైగా దళితులు కాంగ్రెస్‌లో చేరారు. ఈసందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ కనీసం దళితులను పట్టించుకున్న పాపాన పోలేదని విమర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు బొమ్మల యాదగిరి, చింతల రాజ్‌వీర్, మండల అధ్యక్షుడు బర్మ రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి



గురువన్నపేటలో పోలీసుల ఫ్లాగ్‌మార్చ్

గజ్వేల్‌రూరల్: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని గజ్వేల్ సీఐ జాన్‌రెడ్డి సూచించారు. మండల పరిధిలోని రిమ్మనగూడ, అక్కారం, శ్రీగిరిపల్లి గ్రామాల్లో అదనపు సీఐ రంగ కృష్ణ, ఎస్ఐ శంకర్, ఏఎస్ఐ పర్శరాములుతో పాటు కేంద్ర బలగాల అధికారులు, పోలీసు అధికారులు, సిబ్బందితో కలిసి ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. అలాగే కొమురవెల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని అయినాపూర్, గురువన్నపేట, నాగపురి గ్రామాల్లో కేంద్ర బలగాలతో కలిసి చేర్యాల సీఐ సత్యనారాయణరెడ్డి, చేర్యాల, కొమురవెల్లి ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, నాగరాజు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం



మిరుదొడ్డి: కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి

కొమురవెల్లి(సిద్దిపేట)/మిరుదొడ్డి(దుబ్బాక): రైతులు దళారులను ఆశ్రయించి మోసపోవద్దని అందుబాటులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని ఐకేపీ ఏపీఎం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మర్రిముచ్చాల, అయినాపూర్, రాంసాగర్, తపాసుపల్లి, కిష్టంపేట, గురువన్నపేట, కొమురవెల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు సంపూర్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మిరుదొడ్డి మండల పరిధిలోని ధర్మారంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఐకేపీ ఏపీఎం కృష్ణారెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

సమష్టిగా పని చేయండి



మాట్లాడుతున్న సంపత్‌రెడ్డి

మద్దూరు(హుస్నాబాద్): బీఆర్ఎస్ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని జనగామ జిల్లా జెడ్పీ చైర్మన్ పాగాల సంపత్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని సలాఖపూర్‌లో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మేక సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల సమన్వయ కమిటీని నియమించారు. ఈసందర్భంగా సంపత్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇంటింటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. అనంతరం సలాఖపూర్ గ్రామ టీడీపీ అధ్యక్షుడు సురేందర్ బీఆర్ఎస్‌లో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ బద్దిపడిగె కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ మల్లిపెద్ది సుమలత మల్లేశం, మైనార్టీ విభాగం నియోజకవర్గ ఇన్‌చార్జి ఖాజా ఆరీఫ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు వంగ భాస్కర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **సన్మానం**

హుస్నాబాద్: పట్టణంలోని నవభారత్ హైస్కూల్‌లో పదో తరగతి చదివిన 2020- 21 బ్యాచ్‌కు చెందిన బద్దిపడిగ మహేశ్వర్‌రెడ్డి సీనియర్ సెకండరీ రిక్రూట్‌లో ఇండియన్ నేవీలో ఉద్యోగం సంపాదించాడు. శుక్రవారం మహేశ్వర్‌రెడ్డిని మండల విద్యాధికారి దేశిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ రవీందర్, డైరెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

◆ **'యుద్ధభేరి'కి తరలిరండి**

గజ్వేల్‌రూరల్: హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద ఈనెల 5వ తేదీన నిర్వహించ తలపెట్టిన మాదిగ యుద్ధభేరి మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ (జిల్లా ఇన్‌చార్జి) డప్పు శివరాజ్ మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలో నియోజకవర్గ ఇన్‌చార్జి గడ్డం వెంకటేష్ మాదిగ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.

◆ **బీఆర్ఎస్‌లో చేరికలు**



కొమురవెల్లి(సిద్దిపేట): మండల కేంద్రానికి చెందిన పలువురు యువకులు బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఏర్పుల మహేష్ ఆధ్వర్యంలో శుక్రవారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే అభ్యర్థి పల్లా రాజేశ్వర్‌రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో లింగంపల్లి మల్లేశ్, కృష్ణ, కరుణాకర్, కాత బాబు, లింగంపల్లి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

◆ **సమస్యలు పరిష్కరించాలి**

సిద్దిపేటజోన్: విద్యుత్‌శాఖ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని టీఎస్ యూఈఈయూ (సీఐటీయూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోవర్ధన్ డిమాండ్ చేశారు. శుక్రవారం జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రొబేషనరి పీరియడ్ పూర్తయిన జూనియర్ లైన్‌మెన్‌లకు పదోన్నతులు, ఇంక్రిమెంట్లు ఇవ్వాలని కోరారు. సమావేశంలో మధు, చంద్రారెడ్డి, కిరణ్, అశోక్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

◆ **వినతిపత్రం అందజేత**

సిద్దిపేటకమాన్: పట్టణంలోని ప్రముఖ దేవాలయం సమీపంలో బార్ అండ్ రెస్టారెంట్‌కు అనుమతులు ఇవ్వడం వల్ల ప్రజలు ఇబ్బంది పడుతారని విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా ఎక్సైజ్‌శాఖ అధికారులకు వినతిపత్రం అందజేశారు.

◆ **కోదండరాంను కలిసిన స్వామి**

వర్గల్(గజ్వేల్): తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాంను శుక్రవారం వర్గల్ మండలం గౌరారం వద్ద ఆపార్టీ జిల్లా కన్వీనర్ నీరుడి స్వామి కలిశారు. మంచిర్యాల వెళుతున్న ఆయనను కలిసి స్థానిక స్థితిగతులపై వివరించారు.

◆ **లంచం అడగడం, ఇవ్వడం నేరమే..**

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): లంచం ఇవ్వడం, తీసుకోవడం రెండు నేరమే అని సరస్వతినగర్ ఏపీజీవీబీ మేనేజర్ రామకృష్ణారావు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శుక్రవారం లంచం వల్ల కలిగే నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం మనోహర్, బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

◆ **కాంగ్రెస్‌లో చేరికలు**

అక్కన్నపేట/హుస్నాబాద్: మండలంలోని గండిపల్లి మాజీ సర్పంచ్ నూకల రజిత సారయ్య దంపతులతో పాటు దాదాపు 20 మంది శుక్రవారం కాంగ్రెస్‌లో చేరారు. వీరికి కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌గౌడ్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ చేసిన ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సూచించారు. ఇదిలాఉండగా హుస్నాబాద్ బార్ అసోసియేషన్‌లో సభ్యులుగా పొన్నం ప్రభాకర్, ఆయన సతీమణి మంజుల శుక్రవారం సభ్యత్వం తీసుకున్నారు. రాజకీయ నాయకుడిగా న్యాయవాదుల సమస్యల పట్ల అవగాహన ఉందని తెలిపారు.

◆ **ఉదయం బీజేపీ.. మధ్యాహ్నం బీఆర్ఎస్‌లోకి..**

దుబ్బాకరూరల్: మండలంలోని రామక్కపేటకు చెందిన బీఆర్ఎస్ బూత్ కమిటీ అధ్యక్షుడు సంగెపు బాలయ్య శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే రఘునందన్‌రావు సమక్షంలో బీజేపీలో చేరారు. తిరిగి మధ్యాహ్నం జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, ఎన్నికల పరిశీలకుడు రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు.